బహిష్కరణలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

గ్రామ బహిష్కరణ, కుల బహిష్కరణలు చట్టరీత్యా నేరమని ఎస్ఐ వెంకటేష్ అన్నారు. అరబిందో ఫా ర్మా కంపెనీకి అమ్ముడుపోయిన ఆ నలు గురు వ్యక్తులను కోనపాపపేట గ్రామ పెద్దలు గ్రామ బహిష్కరణ చేసి నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎస్ఐ గ్రామంలో గ్రామ, కుల బహిష్కరణలు నేరమంటూ కోనపాపపేట గ్రామంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసిన పోలీసులు

మితిమీరుతున్న 'ప్రయివేటు' పెత్తనం

- కార్మికుల వేతనాల్లో కోత విధిస్తున్న సంస్థలు
- సక్రమంగా వండి పెట్ట లేకపోతున్న వైనం
- విద్యార్థులకు అందని మధ్యాహ్న భోజనం
- పట్టని విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

బాల బాలికలు పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్ళడం మానివేయకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మధ్యాహ్న భోజన పథకంలో ఇటీవల ప్రయివేట్ పెత్తనం మరింత పెరిగిపోతుంది. ఇప్పటికే జిల్లాలో పలు మండలాల్లో తిష్ట వేసిన సదరు సంస్థలు క్రమక్రమంగా అన్ని ప్రాంతాల్లో విస్తరించేందుకు కుట్రలు పన్నుతున్నాయి. పాఠశాలాల విద్యార్థులను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, చేరేవారి సంఖ్యను పెంచడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తూ వస్తుంది. అయితే పలు చోట్ల ఈ సంస్థలు పౌష్టికాహార భోజనాన్ని సక్రమంగా అందించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు కార్మికుల వేతనాల్లో సైతం కోతలు విధిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కాకినాడ జిల్లాలో 1,253 పాఠశాలల్లో 1,33,258 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో ప్రైమరీ విద్యార్థులు 36,832 మంది, యూపీ విద్యార్థులు 9,552, హైస్కూలు విద్యార్థులు 86,874 మంది ఉన్నారు. జిల్లాలో సుమారు 2,535 మంది కార్మికులున్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం, వారిని ఆకలి బాధ నుంచి దూరం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్యను పెంచే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వీరంతా సమర్థవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తున్నారు.

ఇష్టారాజ్యంగా వేతనాల్లో కోతలు

జిల్లా కేంద్రం కాకినాడలో నడపబడుతున్న అక్షయ పాత్ర, తొండంగి మండలం బెండపూడి కేంద్రంగా అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ సంస్థలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అల్లూరి ట్రస్ట్ కత్తిపూడి, చిత్రాడ క్లస్టర్ల పరిధిలో తుని, తొండంగి, రౌతులపూడి, శంఖవరం, గొల్లప్రోలు, పిఠాపురం, యు.కొత్తపల్లి, కాకినాడ రూరల్ మండలాలున్నాయి. వీటిల్లో 55981 మంది విద్యార్థులున్నారు. సుమారు 700 మంది కార్మికులు పని చేస్తున్నారు. రూ.3వేలు జీతం ఇస్తున్నప్పటికీ అల్లూరి ట్రస్టు నిర్వాహకులు మాత్రం రూ.1500 చొప్పున మాత్రమే అరకొరగా అకౌంట్లలో జమ చేస్తున్నారని మధ్యాహ్న భోజన కార్మికులు తెలిపారు. సగం జీతమే ఇస్తుండడంపై అదేమని ప్రశ్నించగా తమ సంస్థల వద్దకు వచ్చి పనిచేయకపోతే కోతలు తప్పవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. ఇదే విషయంపై అధికారులకు తెలిపినా ప్రయివేట్ సంస్థలకే వత్తాసు పలికేలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు. పని చేస్తున్న వర్కర్ల వ్యక్తిగత ఖాతాల్లోకే జీతం సొమ్ములు వేయాల్సిన విద్యాశాఖాధికారులు ప్రయివేటు సంస్థ ఖాతాల్లో వీరి వేతనాలు కూడా జమ చేస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారుల తీరుపై కార్మికులు, కార్మిక సంఘాల నేతలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రయివేటు పెత్తనంతో ఇబ్బందులు

ఇచ్చే అరకొర వేతనాలు పెండింగులో ఉండడం వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల పట్ల సదరు సంస్థలు కఠినత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి. పోరాడి పోరాడగా కంటి తుడుపు చర్యగా గత జగన్ సర్కారు రూ.3 వేలకు జీతాలను పెంచినప్పటికీ అవి సక్రమంగా అందని పరిస్థితులు నెలకొన్నాయి. జీతంలో కోత సరికాదని వర్కర్లు అనేక సార్లు విజ్ఞప్తి చేసినా ప్రయివేటు సంస్థలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతలపై ప్రశ్నిస్తుంటే వేధింపులకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. పిఠాపురం, తుని, తొండంగి మండలాలకు చెందిన సుమారు 290 మంది కార్మికులకు గత 6 నెలలుగా రూ.1500 కూడా ఇవ్వడం లేదు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసేందుకు వారు సిద్ధ పడుతున్నారు. ప్రయివేటు వ్యవహారంపై అధికారులకు తెలిపినా ప్రయివేట్ సంస్థలకే వత్తాసు పలికేలా మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు.

నాసిరకం భోజనం

విద్యార్థులకు నాసిరకం భోజనం పెట్టకూడదని ఐదేళ్ల క్రితం ఒక సంస్థ విషయంలో హైకోర్టు చీవాట్లు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రయివేటు సంస్థల భోజనం నాసిరకంగా ఉండడంతో పాటు బాగా ఆలస్యం అవుతుండడం వలన మాకొద్దు బాబోయ్ ఈ భోజనం అంటూ వేలాదిమంది విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. అయినా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ప్రయివేట్ సంస్థలు పెట్టే భోజనం రుచికరంగా లేకపోవడంతో అనేక చోట్ల విద్యార్థులు ఇళ్ల నుంచే భోజనం తెచ్చుకుని తింటున్న పరిస్థితులు ఉన్నాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు కావడంతో తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నప్పటికీ సంబంధిత సంస్థలు పెడచెవిని పెడుతున్నాయి. దీనిపై అధికారులు సైతం అంతగా స్పందించడం లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి ప్రయివేటు సంస్థలు పెట్టే భోజనాన్ని నాణ్యతగా ఉండేలా చూడాలని, కార్మికుల వేతనాల్లో కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన

మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వేతనాలను సక్రమంగా ఇవ్వాలి. ప్రయివేట్ పెత్తనాన్ని నివారించాలి. పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలి. లేకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తాం.

ఎన్.ఈశ్వరి, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

వేతనాల్లో కోత సరికాదు

ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికులకు కేవలం రూ.3 వేలు మాత్రమే వేతనంగా ఇస్తుంది. ఏ మాత్రం సరిపోవడం లేదు. అయితే ప్రయివేటు సంస్థలకు భోజనం బాధ్యతలు ఇవ్వడంతో వారు రూ.1500 మాత్రమే మాకు వేతనంగా ఇస్తున్నారు. అవీ కూడా సక్రమంగా చెల్లించడం లేదు. ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్నాయి.

ఎల్. సీత, మధ్యాహ్నం భోజన పథకం కార్మికురాలు, పిఠాపురం

కుటుంబాలను ఎలా పోషించుకోవాలి

రూ. 1500 వేతనంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో అర్థం కావడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మాకు కనీస వేతనం అమలు చేయాలి. ప్రయివేట్ సంస్థలు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ స్పందించి మాకు న్యాయం చేయాలి.

గీసాల దేవుడమ్మ, నవ కంద్రవాడ, పిఠాపురం మండలం

ఫ్యాక్టరీ మూసివేతతో రోడ్డుపై భిక్షాటన చేస్తున్న కార్మికులు

జీడి పిక్కల కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గత 30 రోజులుగా మూసివేసిన చిన్నంపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ తెరిపించాలని కోరుతూ కార్మికులు నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా శనివారం ప్రత్తిపాడులో భిక్షాటన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ అర్ధాంతరంగా జీడిపిక్కలు ఫ్యాక్టరీ మూసి వేయడంతో 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. ఫ్యాక్టరీని మూసివేసిన నాటి నుంచి కార్మికులకు ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు, అధికారులకు కార్మికుల గోడును వెళ్లబోసుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. కార్మిక కుటుంబాల ఇబ్బందులను ప్రజలకు వివరించేందుకు కార్మికులు భిక్షాటనకు దిగాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఫ్యాక్టరీలు తీసుకు వచ్చి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పుకుంటున్నదని, మూసేసిన ఫ్యాక్టరీని తెరిపించి ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బి ఆది, ఎం.కాంతారావు, రామదుర్గ, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, పాపారత్నం, చంటి, వరలక్ష్మి పాల్గొన్నారు.

పరిశోధనలకు దేహదానం అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

వైద్యరంగంలో పరిశోధనలకు దేహదానం ఎంతో అవసరమని రంగరాయ కాలేజీ పిన్సిపల్, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డిఎస్విఎల్.నరశింహం అన్నారు. లయన్స్ క్లబ్ కాకినాడ - మైత్రికి చెందిన ఎ.వెంకటలక్ష్మి, కె.మంగతాయారు, పివిఎల్.మల్లీశ్వరి, సూర్యవాణిలు తమ మరణానంతరం తమ దేహాలను రంగరాయ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం అందచేస్తామని అంగీకార పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య పరిశోధనలకు దేహదానం ఎంతో అవసరమని, ప్రతీ 25 మంది విద్యార్థులు విద్యనభ్యసించడానికి, పరిశోధనలు చేయడానికి ఒక దేహం అవసరమన్నారు. దేహదానంపై అవగాహన కల్పించుకుని ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులని, ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన లయన్స్ క్లబ్ కాకినాడ-మైత్రి సభ్యులకు, బాడీ డొనేషన్ ఛైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణకు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కెవిఎల్ .నరసింహారావు, కె.కుమార్ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్కు అంగీకార పత్రాలను అందిస్తున్న దాతలు

ప్రశాంతంగా సాగునీటి ఎన్నికలు

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఒకచోట మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో శనివారం ప్రశాంతంగా జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాగు నీటి సంఘాల ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో అధిక సంఘాలు ఏకగ్రీవం అయ్యాయి. కూటమి పార్టీల మధ్య సఖ్యత లేని చోట ఎన్నికలు అనివార్యం అయ్యాయి.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాజులూరు మండలంలోని 8 సాగునీటి సంఘాలకు పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని తహశీల్దార్ ఎల్.శివకుమార్ తెలిపారు. కోలంక సాగునీటి సంఘం అధ్యక్షులుగా దాట్ల విజయ గోపాలరాజు, పల్లిపాలెంకి రాయుడు వెంకటరమణ, దుగ్గుదుర్రుకు కృష్ణచైతన్య, కాజులూరుకు యళ్ళ సత్యనారాయణ, మంజేరుకు గీసాల వివి.సత్యనారాయణ, శలపాకకి తాడి మాచారెడ్డి, గొల్లపాలెంకు సలాది శ్రీనివాసరావు, పెనుమల్ల వేపకాయల నారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలను ఎంపిడిఒ జయ రాంబాబు, తహశీల్దార్ శివకుమార్, వ్యవసాయ అధికారి అశోక్, పంచాయతీరాజ్ జెఇ శంకర్ పర్యవేక్షించారు. **యు.కొత్తపల్లి** మండలంలో నిర్వహించిన 6 నీటి సంఘాలు ఏకగ్రీవం అయ్యాయి. ఎండపల్లి సంఘానికి మురాలశెట్టి సునీల్కుమార్, కొత్తపల్లికి తలారి త్రిమూర్తులు, కొమరగిరికి కటారి రాజబాబు, ఇసుకపల్లికి నడింపల్లి సత్యనారాయణ, నాగులపల్లికి అనిశెట్టి సచ్చానందరెడ్డి, రమణక్కపేటకి పెనుమళ్ళ కృష్ణారెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆరుగురు ఉపాధ్యక్షులు, 72 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అయినట్లు తహశీల్దార్ జి.చిన్నారావు తెలిపారు.

రౌతులపూడి మండలం పి.చామవరం నూతన కమిటీ

గండేపల్లి మండలంలో 7 మేజర్, 13 మైనర్ ట్యాంకులకు ఎన్నికలు నిర్వహించారు. ఆయా సంఘాల అధ్యక్ష, ఉపాధ్యాక్ష పదవులు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికైన వారు ఈ నెల 17న జరిగే జగ్గంపేట కార్యనిర్వాహణ ఇంజనీర్ కార్యాలయంలో జరిగే డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలో పాల్గొనాలని తహశీల్దార్ శ్రీనివాస్, మండల క్లస్టర్ ఆఫీసర్ దామోదర్ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యాక్షులతోపాటు, కమిటీ సభ్యులను టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు పరిమి బాబు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్ అభినందనలు తెలిపారు. **తాళ్లరేవు** మండలంలోని 7 సాగు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. పటవల నీటి సంఘం అధ్యక్షునిగా కొత్తూరు కాశీ ఈశ్వరుడు, కోరంగికి ఎవిబి.సత్యసాయిరాజ్, పోలేకుర్రుకి అల్లూరి రామకృష్ణరాజు,

గండేపల్లి మండలం మురారి నీటి సంఘం నూతన కమిటీ

పి.మల్లవరంకి మొగలతుర్తి శ్రీనివాసరావు, నీలపల్లికి ధూళిపూడి గోవిందరావు, లచ్చిపాలెంకి దాసరి వెంకటరెడ్డి, ఇంజరంకి వేగేశ్న భాస్కరరాజు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తహశీల్దార్ పి.త్రినాథరావు, ఇరిగేషన్ ఎఇ అనూష తెలిపారు. వీరితోపాటు, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అభినిందించారు. **రౌతులపూడి** మండలంలోని 14 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. పి.చామవరం మద్దెలచెరువు అధ్యక్షునిగా అరిగెల సోమన్నదొర, ఎం.చామవారం ఎర్ర చెరువుకి అడపా సోమేశ్వరావు, ఎం.చామవరం గుర్రపు చెరువుకి జట్ల జగ్గారావు, కోడూరు గొల్లమారెమ్మ చెరువుకి గుండుబోయిన కొండబాబ, రౌతులపూడి జరాతీ చెరువుకి శెట్టి రమణ, రౌతులపూడి ఏటి కాలువకి బండారు

సామర్లకోట మండలం మేడపాడు నీటి సంఘం కమిటీ సభ్యులు

అప్పారావు, రౌతులపూడి సత్రం కాలువకు చీపురుపల్లి నూకరాజు, రౌతులపూడి కొండ కాలువకు పైల రాజేష్, ములగపూడి పెద్ద చెరువుకి తాళ్లపురెడ్డి వెంకటరమణ, బలరామపురం వెంకాయమ్మ చెరువుకి యాగదాసు. నాగేశ్వరరావు, ఎ.మల్లవరం ఎర్ర చెరువుకు గవిరెడ్డి నాగరాజు, బి.పట్నం దొర చెరువుకు మాకిరెడ్డి రాజబాబు, ఎన్ఎన్ పట్నం ఉప్పుచెరువుకి అల్లం లక్ష్మణపడాలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. **పిఠాపురం** పట్టణ, మండలంలో 11 నీటి సంఘాల ఎన్నిక ప్రశాంతంగా ముగిశాయి. కుమారపురం సంఘ అధ్యక్షుడిగా నాళం నాగేశ్వరరావు, విరవాడకి కొత్తం లోవరాజు, పిఠాపురం-1కి దాసరి రామారావు, పిఠాపురం-2 సోము సత్యనారాయణ, పిఠాపురం-3 కొత్తెం వీర వెంకట సత్యనారాయణ, పి.దొంతమూరుకి పడాల నాగేశ్వర రావు, మల్లాంకు కుంపట్ల చెల్లారావు, మంగితుర్తికి ఎలుగుంటి గంగా వెంకటరమణ, పి.దొంతమూరుకి వైఆర్పిఆర్. రామచంద్రరావు, పి.రాయవరం సంఘానికి కారపురెడ్డి కృష్ణ, చిత్రాడ పిబిసికి బస్వా సత్తిబాబు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆయా గ్రామాల కూటమి నాయకులు వారిని అభినందించారు. **ఏలేశ్వరం** మండలంలోని ఏలేశ్వరం నీటి సంఘం అధ్యక్షునిగా సామంతుల కృష్ణకిషోర్, లింగంపర్తికి ఎస్జివి.సుబ్బరాజు, తిరుమలికి పసల రమణ, సిరిపురంకి చిలకమర్తి ఆదినారాయణ, మరివీడుకి నీలి వీరభద్రరావు, లక్ష్మీపురంకి నైనాలశెట్టి సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కూటమి పార్టీల నాయకులు అభినందించారు. **పెదపూడి** మండలంలోని ఏపీత్రయం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా అడబాల వీర్రాజు, కరకుదురుకి తోటకూర వెంకటేశ్వరరావు, పెదపూడికి కోరా రామన్న చౌదరి, గండ్రేడుకి సానా శ్రీనివాసాప్రసాదరావు, సంపరకి తిబిరిశెట్టి సత్తిరాజు, పెద్దాడకి ఆరుమిల్లి వెంకటరాజు, జి.మామిడాడకి నల్లమిల్లి సుబ్బిరెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తహశీల్దార్ పివి.సీతాపతిరావు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పాలకవర్గాలను టిడిపి, జనసేన మండల అధ్యక్షులు జుత్తక కృష్ణ, నాగిరెడ్డి వీరాస్వామి, పిఎసిఎస్ మాజీ ఆధ్యక్షుడు పుట్టా గంగాధర్చౌదరి అభినందించారు. **కరప** మండలంలో జరిగిన 9 నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవంగా అయినట్లు ఇరిగేషన్ ఎఇ భవాని తెలిపారు. కరప నీటి సంఘానికి మెర్ల వీర వెంకట ప్రభాకర్, పెనుగుదురుకి తుమ్మలపల్లి గోవిందరాజు, వేములవాడకి పుణ్యమంతుల గంగ సత్యనారాయణ, వేలంగికి చంద్రు వీర వెంకట సుబ్బారావు, యండమూరుకి కాకరపూడి వెంకట సుబ్బరాజు, సిరిపురంకి మేనవల్లి సత్యనారాయణమూర్తి, పెద్దాపురప్పాడుకి బిరుద శ్రీనివాసరావు, అరట్లకట్టకి సింగం సుబ్బారావు, గొర్రిపూడి నీటి సంఘానికి జోకా అప్పలరాజు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. **జగ్గంపేట** మండలంలో పెద్ద చెరువులకు, 103 చిన్న చెరువుల నీటి సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. రామవరం ముత్యాలమ్మ చెరువు అధ్యక్షునిగా ఆడబాల నందేశ్వరరావు, ఇర్రిపాక గోపాలరావు చెరువుకు జ్యోతుల ఈశ్వరరావు, రాజపూడి వేంకటేశ్వర చెరువుకు నంగన నారాయణరావు, గొల్లలగుంట దొరచెరువుకు మల్కి శివకుమార్, ఏలేరు కాలువ కమిటీ అధ్యక్షునిగా గట్టిం జయబాబు, మల్లిశాల, రాజపూడి, తిరుమలా యపాలెం పుష్కర కాలువ కమిటీ మిరియాల సత్యన్నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రు, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందిం చారు. **సామర్లకోట** మండలంలోని వికె.రాయపురం నీటి సంఘం అధ్యక్షునిగా మంచి ముక్కల వెంకటప్రసాద్, సామర్ల కోట నీటి సంఘం అధ్యక్షులుగా పాలకుర్తి వీర్రాజు, ఉండూరుకి బచ్చల గంగాధర్ రావు, మామిళ్ళదొడ్డికి కొప్పిరెడ్డి వీరాస్వామి, జి.మేడపాడుకి గోలి కృష్ణమూర్తి, బిబిసి సామర్లకోట నీటి సంఘం అధ్యక్షునిగా ముసిఒడ్డి రాంబాబు, పివిసి టు తిమ్మా పురం నీటి సంఘం అధ్యక్షులుగా దమ్మాల శ్రీనివాసరావు, వేట్ల పాలెం వెంకటపతిరాజు చెరువు అధ్యక్షునిగా పాలచర్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పిఠాపురం నీటి సంఘం కార్యవర్గం

ఉండూరు, జి.మేడపాడు నీటి సంఘాల ఉపాధ్యక్ష పదవులకు ఎన్నిక జరగలేదని తహశీల్దార్ కె.చంద్రశేఖర్రెడ్డి తెలిపారు. కూటమి నాయకులు పాలకుర్తి శ్రీనుబాబు, తోటకూర శ్రీనివాసు, మొలకల వెంకటేశ్వరరావు అభినందించారు. **గొల్లప్రోలు** మండలంలోని తాటి పర్తి నీటి సంఘం మినహా మిగిలిన 7 నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. తాటిపర్తి నీటి సంఘ ఎన్నికల సందర్భం గా ఉద్రిక్తత నెలకుంది. కూటమి పార్టీల నాయకులు, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో ఆ సంఘం ఎన్నికను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 7 సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏలేరు కాలువకు వుట నాని బాబు, గోదావరి నీటి సంఘం అధ్యక్షులుగా దువ్వ కొండబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే చిన్న జగ్గంపేట నీటి సంఘ అధ్యక్షులుగా సారిపల్లి వెంకటరమణ, జగన్నాయక్ చెరువుకు గొల్లపల్లి అయ్యన్న, కొత్త చెరువుకు పెను కొండ విశ్వనాథం, వెంకటపతి చెరువుకు ఇంటి తలుపులు, తింగరోళ్ల చెరువుకు దిశలంక సరస్వతి, వన్నెపూడి- ఎ.విజయ నగరం పుష్కర కాలువకు కోన బూరయ్య అధ్యక్షులుగా ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. **పెద్దాపురం** మండల పరిధిలోని తోట వెంకటాచలం ప్రాజెక్టుకు అధ్యక్షులుగా గడిగట్ల ధనంజయ్, వెంకటాచలం ప్రాజెక్టుకు చంద్రు రామకృష్ణ, కట్టమూరుకు మాదిరెడ్డి రామకృష్ణ, ఏలేరు ఆయకట్టుకు వెదుళ్ళ దొరయ్య రాజశేఖర్, కాండ్రకోటకు తాటికొండ రామకృష్ణ, పులిమేరుకు డి.వరప్రసాద్, తిరుపతికి మొయిళ్ళ పెద్ద వెంకటేశ్వర్లు, ఆర్బి.పట్నంకు కంటిపూడి వీరవేణి, రాజు చెరువుకు ముమ్మారెడ్డి రాజశేఖర, వెంకటపతి రాజు చెరువుకు చలికి వెంకట సుబ్బారావు, ఆనూరు ఊర చెరువుకు శ్రీకాకులపు లక్ష్మి, సిబి దేవం ఊర చెరువుకు వేటుకూరి వెంకటరమణ, జోగిరాజు ట్యాంకుకు పాలకుర్తి సూర్యారావు, పాత చెరువుకు మట్టపర్తి భాస్కరరావు, రాఘవమ్మ చెరువుకు సానిపిని వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు.

కార్టూ'నిజం'

సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 20, 21, 22 తేదీల్లో మూడు రోజులపాటు పెద్దాపురంలో జరిగే సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి కుమార్ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిరపరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి అవకాశాలు తగ్గిపోతూ యువత నిరుద్యోగ సమస్యతో అవస్థలు పడుతుందన్నారు. ప్రజలను ఆదుకోవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు, బడాకోటీశ్వరులకు ప్రభుత్వ రంగ సంస్థలను, వనరులను ధారాదత్తం చేస్తున్నాయన్నారు. ఇప్పటికే సరైన ఆదాయాలు లేక అవస్థలు పడుతున్న ప్రజలపై విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో భారాలు వేస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ మహాసభలో 20న పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాలతో ఫోటో ఎగ్జిబిషన్, కవితా సంకలను ఆవిష్కరణ, 21వ తేదీన బహిరంగసభ, 21, 22 తేదీల్లో ప్రతినిధుల సభ నిర్వహించబడుతుందన్నారు. ఈ సమావేశంలో నీలపాల సూరిబాబు, డి.సత్యనారాయణ, డి.కృష్ణ, కేదారి నాగు, అప్పన్న, సుబ్బలక్ష్మి, రాంబాబు, మరిడియ్య, నరసింహామూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న క్రాంతికుమార్

క్యాన్సర్పై అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

క్యాన్సర్ వ్యాధిపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెంలో ఉన్న ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం రాజమహేంద్రవరం డెల్టా ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మండవ మాట్లాడుతూ మానవ శరీరంలోని కణాలు అస్థవ్యస్థంగా పెరిగిపోవడం వలన శరీరంలో కణితులు ఏర్పడతాయని అన్నారు. శరీరంలో కణితులు ఎక్కడ ఏర్పడిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ క్యాన్సర్ మన శరీరంలో ఏ భాగానికైనా వచ్చే ప్రమాదం ఉందన్నారు. కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ వైకె.సుబ్బారావు మాట్లాడుతూ క్యాన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి అని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. డీన్ కెరీర్ గైడెన్స్ డాక్టర్ డి.కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కాన్సర్పై అవగాహన కలిగి వుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సదస్సులో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ చిట్టూరి రాంప్రసాద్, డాక్టర్ ఎం.రఘునాథ్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

ఎంపి తంగెళ్ల చిత్రపటానికి పాలాబిషేకం చేసి నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

ఎంపీ ప్రకటనపై రైతుల హర్షం

ప్రజాశక్తి - తొండంగి

కొత్తగా నిర్మించే విమానాశ్రయాలు పంట పొలాల్లో ఉండకూడదని ఎంపి తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్ చేసిన ప్రకటన పట్ల అన్నవరం, బెండపూడి రైతులు హర్షం ప్రకటించారు. శనివారం బెండపూడి హైస్కూల్ వద్ద అన్నవరం, బెండపూడి, చిన్నయ్య పాలెం రైతు సమాఖ్య కమిటీ సభ్యులు సమావేశం జరిగింది. బెండపూడి వద్ద ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఎంపీ తంగళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పంట పొలాల్లో విమానాశ్రయాల నిర్మాణం సరికాదని చేసిన ప్రకటన తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని రైతులు అన్నారు. ఈ సందర్భంగా ఎంపి తంగెళ్ల చిత్రపటానికి రైతు సమాఖ్య సభ్యులు పాలా భిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

చలి కాలంలో కరెంటు బిల్లుల మంట

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు పడిపోతున్న చలితో కరెంటు బిల్లులు మంట మండించిది గత వారం రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుంచి 21 డిగ్రీల సెల్సియస్ మధ్యలో నమోదవుతోంది. 15 రోజుల క్రితం కనిష్ట ఉష్ణోగ్రతలు 21.7 డిగ్రీల వరకు ఉండగా, వారం రోజుల్లో గణనీయంగా పడిపోయాయి. మరో వైపు ఉదయం వేళల్లో పొగ మంచు కమ్మేస్తోంది. దీంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా నవంబరు మొదటి వారం నుంచే చలి పెరుగుతుంది. గడిచిన నెల రోజులుగా క్రమ క్రమంగా తీవ్రత పెరిగింది. సాయంత్రం వేళల్లో చలిగాలులు తీవ్రత ఎక్కువైంది. మధ్యాహ్నం సమయంలో ఎండ ఉంటున్నా చలిగాలి కారణంగా చలి ఉండటం లేదు. చలితోపాటు గాలులు వీస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఉబ్బసం, జలుబు, తదితర శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. చలిగాలులు వీస్తాయని, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వాతావరణశాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాబోయే రోజులలో చలి తీవ్రత మరింత చలిపెరిగే అవకాశం ఉంది. మరో వైపు చలికాలంలోనూ కరెంటు బిల్లులు అధికంగా రావటంతో వినియోగదారులలో ఆందోళన వ్యక్తమవుతోంది.

అందరి చూపు ఎన్నికల వైపే

దశాబ్దకాలం తర్వాత ఎట్టకేలకు జరుగుతున్న సాగునీటి సంఘాల ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ప్రతిపక్ష వైసిపి ఇప్పటికే ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు ప్రకటించడం నేపథ్యంలో అధికార పార్టీ అనుయాయులతో చక్రం తిప్పే పరిస్థితులు నెలకొన్నాయి. అదే విధంగా ఈ నెల 17వ తేదీన జరిగే డిస్ట్రిబ్యూషన్ కమిటీల ఎన్నికలు జరుగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో అత్యధిక మంది వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్న విషయం విదితమే. గత కొన్ని సంవత్సరాలుగా కాల్వల ఆధునీకరణను పాలక ప్రభుత్వాలు అటకెక్కించాయి. పూడికతీత పనులకు సైతం నోచుకోకపోవటంతో తుపానులు, అకాల వర్షాలకు పంట నష్టం జరగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను అధిగమించేందుకు నూతన కమిటీలు ఏ మేరకు కృషి చేస్తాయో వేచి చూడాల్సి ఉంది.

విద్యార్థుల్లో పరీక్షల ఫియర్

విద్యార్థుల్లో పరీక్షల ఫియర్ మొదలైంది. ఈ వారంలో పదో తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు మొదలవుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. మరో వైపు ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రభుత్వం సంకల్ప్ నిర్వహించి పాస్ పర్సంటేజీ పెంపునకు చేస్తున్న కృషి ఏ మేరకు ఫలించనుందో వేచి చూడాల్సి ఉంది. పదో తరగతి, ఇంటర్మీడియేట్ ఫలితాల్లో రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విదితమే. గత పరిస్థితుల నుంచి పాఠాలు తీసుకుని ఈసారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ విజయకేతనం

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపి మూర్తి విజయకేతనం ఎగురవేయడంతో ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ప్రత్యర్థి గంధం నారాయణరావుపై 3,906 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపు కైవసం చేసుకోవడం ఉపాధ్యాయ వర్గాల్లో పిడిఎఫ్ అభ్యర్థుల స్థానాన్ని మరోసారి గుర్తు చేసింది. ఉపాధ్యాయ సమస్యలతో పాటు అనేక ప్రజాసమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్ అభ్యర్థులు గళం విప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన విద్యా విధానం ఫలితంగా పాఠశాల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతున్న నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు ఆవశ్యకతను మరోసారి ఉపాధ్యాయులు గుర్తు చేశారు

యువకుని అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి – ముమ్మిడివరం

బెంగుళూరు బేకరీకి చెందిన యువకుడు అనుమానాస్పద మృతి పై బేకరీ యజమాని చేసిన ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇవి... నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మార్కెట్ ప్రాంతంలోని హైస్కూల్ ఎదురుగా ఉన్న బెంగుళూరు బేకరీలో పనిచేస్తున్న చేతన్ గౌడ్ (19) బేకరీ యజమానితో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. అయితే అతను నివసిస్తున్న ఇంటిలో ఈ నెల 13వ తేదీ రాత్రి యజమానితో కలిసి గౌడ్ నిద్రించాడు. శనివారం ఉదయం గౌడ్ ఎంతకీ నిద్ర లేవపోవడంతో అతని బేకరీ యజమాని లేపేందుకు ప్రయత్నించారు. అయితే గౌడ్ నిద్రలేకపోవడంతో అతనిని హుటా హుటిన ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి యువకుడు గౌడ్ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపాడు. దీనిపై బేకరీ యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వగా అనుమానాస్పద మతి గా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.గౌడ్ మృతికి కారణాలు తెలియరాలేదు.

డ్రెయినేజీ నీటితో రోగాల వ్యాప్తి

ప్రజాశక్తి – కడియం

డ్రైన్లలో నీరు రోడ్లపై ప్రవహిస్తోందని, పిల్లాపాపలతో రోగాల బారిన పడుతున్నామని వేమగిరి కోకోకోలా ఫ్యాక్టరీ సమీపంలోని దేవి జనార్ధన్ నగర్ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఇదే వీధిలో చిన్నారులు నిత్యం వెళ్లే అంగన్వాడీ కేంద్రం ఉందని, అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లేందుకు నరకయాతన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉందని, కనీసం డ్రైన్లలో ఉన్న చెత్తను తొలగించడం లేదని, చిన్నపాటి వర్షం వస్తే చాలు ఈ వీధులు చెరువులను తలపిస్తున్నాయని, దోమలు విజంభించి దాడి చేయడంతో అనేక రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. ఎన్నికల్లో తప్ప ఏ ప్రజాప్రతినిధీ ఇటువైపు కన్నెత్తయినా చూడటం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామానికి సర్పంచ్ లేకపోవడం, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ ప్రత్యేకాధికారిగా వ్యవహరించడంతో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారని ఆశలతో ఉన్న తమకు నిరాశే ఎదురవుతోందన్నారు.

ఖండ్రిగలో ఉపాధి గ్రామ సభ

ప్రజాశక్తి – కపిలేశ్వరపురం

మండలంలోని పడమర ఖండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఎస్ ఆర్ పి ఈ కనకారావు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి డిఆర్‌పి వి.సువర్ణరాజు గ్రామంలో జరిగిన ఉపాధి ప నులపై సామాజిక తనిఖీలో సేకరించిన పనుల వివరాల చదివి వినిపిం చారు. ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు దారులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రెండు పూటల పని చేయాలని ఎపిఒ రవికిరణ్ ఉపాధి కూలీలకు సూచించారు. ఈ గ్రామ సభలో ఎంపిటిసి సభ్యురాలు పి.శేషారత్నం, ఎన్ ఆర్‌ఇజిఎస్ జెఇ పి.రజిత్ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్లు జె.లోవరాజు, ఫీల్డ్ అసి స్టెంట్ సునీత వీరమణి, ఉపాధి కూలీలు, మేట్లు, తదితరులు పాల్గొన్నారు.

'అమరజీవి' సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి – అమలాపురం

అమరజీ పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య అన్నారు. అమలాపురం స్థానిక విష్ణు శ్రీ గ్రాండ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన శ్రీరాములు మహాత్మా గాంధీ ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. సమైక్య భారతి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నేడు తెలుగు రాష్ట్రంతో పాటు భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు మూలకారకుడని అన్నారు. ఆదివారం అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు 72 వర్ధంతి కార్యక్రమాలు సమైక్య భారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకులు సాలూరు వాసురావు, గురజాడ అప్పారావు ముని మనవడు ఎం.విజయ్ గోపాల్, మానసిక వైద్య నిపుణులు జి.గంగరాజు, హిందీ శాఖధిపతి నల్లా సత్య నారాయణ, గిడుగు రామ్మూర్తి ముని మనవడు గిడుగు నాగేశ్వరరావు వంటి ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి – అమలాపురం

సినీ నటులు వెంకటేష్, రాణా పుట్టినరోజు వేడుకలను శనివారం అధ్యక్షుడు జివి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమలాపురం లోని లూయి అంధుల పాఠశాల నందు చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, అనంతరం వారికి స్వీట్స్ ఫ్రూట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాయుడు వెంకటేష్, కుసుమ వెంకటేష్, జిల్లెలు నాగబాబు, కొల్లేటి శ్రీను, రవి కిరణ్ , కుడుపూడి శీను, రామకృష్ణ, టౌన్ అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు ఎన్‌టిఆర్ వైద్య సేవలు

ప్రజాశక్తి – రావులపాలెం

ఎన్‌టిఆర్ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ బండారు సత్యా నంద రావు అన్నారు. స్థానిక ప్రగతి నర్సింగ్ హోమ్‌లో శనివారం వైద్యులు కర్రి బల రామరెడ్డి, కర్రి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వైద్య సేవలను ఎంఎల్‌ఎ బండారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం చంద్రబాబు ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్‌టిఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు, పేదలకు అందుబాటులో ఉండేందుకు కార్యా చరణ రూపొందించారని అన్నారు. ప్రజలు ఎన్‌టిఆర్ వైద్య సేవలను వినియోగిం చుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షుడు కెవి.సత్య నారాయణ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభి రామారావు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, గొలుగూరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మభ్య పెట్టడంలో చంద్రబాబుకు చాటి లేరు: కురసాల

ప్రజాశక్తి – కాకినాడ రూరల్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కురసాల

ప్రజలను మభ్యపెట్టడంలో చంద్రబాబుకు మరెవ్వరూ చాటి రారని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు ఎద్దేవా చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెల్ఫ్ డిక్లేర్ విజన్ అని చంద్రబాబు మళ్ళీ పబ్లిసిటీ మొదలు పెట్టారన్నారు. తరాలు మారినా టెక్నాలజీ మారుతున్నా చంద్రబాబు విజన్‌లో మార్పు లేదన్నారు. గతంలో ఏమి చెప్పారో 2040కి అవే చేస్తాం అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికీ విద్యుత్, రోడ్డు లేని పంచాయతీలు ఉన్నాయంటే రాష్ట్రాన్ని అత్యధిక కాలం పాలించిన చంద్రబాబుకు చేతకానితనం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనతో అనుభవం ఉన్న వ్యక్తికి అధికారం ఇస్తే ఐదేళ్ల పాలనలో ఏమి చేశారని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి సిఎం అయ్యేంత వరకూ పాఠశాలలకు సరైనా భవనాలు లేకుండా పోవడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. గడిచిన కాలాన్ని సమీక్షిస్తే మీ విజన్ ఏమిటో అర్థమౌతుందని అన్నారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో ఇన్సులిన్ కూడా లేని పరిస్థితి నెలకొందని వాపోయారు. గతంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కాలేజీలకు మెడికల్ సీట్లు వద్దు అని కేంద్రానికి లెటర్ రాయడమేనా మీ విజన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి కోసం అప్పు దొరికిందని సంకలు కొట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నూటికి నూరు శాతం అల్లు అర్జున్ అరెస్టు ఉద్దేశం పూర్వకంగా కుట్రతో చేసినదేనని అన్నారు.

యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి – పెద్దాపురం

యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం

మండల యుటిఎఫ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బి.జాన్‌కెనడి, వి.శివశంకర్ ఎంపికయ్యారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిహెచ్.కరుణాకర్ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా డి.జానకిరామయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా జి.రాజు, ఎస్.అరుణశ్రీ, కోశాధికారిగా కె.సూరిబాబు, సెక్రటరీలుగా నీలం నాగేశ్వరరావు, ఎం.ప్రసాదరావు, వి.సూర్యనారాయణ, బి.జాన్‌పీటర్, పి.దుర్గామహేష్, జి.మెరిసి గోల్డ్, కెటివిఎన్. సత్యనారాయణ, పిఎస్ఎస్.త్రినాథ్ ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ మహాసభ పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.సాయిరాం, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెవిబి.నాగేశ్వరరావు, టి.చక్రవర్తి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి.ప్రభాకర్‌వర్మ, జిల్లా కార్యదర్శి ఎంఎస్‌సి.మూర్తి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 273 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి – పెద్దాపురం

లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి

స్థానిక కోర్టులలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 273 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కేసుల పరిష్కారానికి 3 బెంచ్‌లు ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి అధ్యక్షత వహించగా సభ్యులుగా న్యాయవాది ఎ.ప్రభుజీ పాల్గొన్నారు. 2వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీపదైవకృప అధ్యక్షత ఊహించగా సభ్యులుగా న్యాయవాది కెఎంఎల్.గణేష్ పాల్గొన్నారు. 3వ బెంచ్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్షవర్ధన్ అధ్యక్షత వహించగా న్యాయవాది ఎం.రాంబాబు సభ్యులుగా పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 24, క్రిమినల్ కేసులు 119, మోటారు వాహనాల ప్రమాద కేసులు 2, ఫ్రీ లిటిగేషన్ బ్యాంకు కేసులు 12, ఫ్రీ లిటిగేసన్ బిఎస్ఎన్ఎల్ కేసులు 4, మనోవర్తి కేసులు 2, సారాయి కేసులు 110 వెరసి 273 కేసులు పరిష్కారమయ్యాయి. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.వినయ తేజ తాగునీరు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి – గండేపల్లి

ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్‌పి

మండలంలోని మురారి గ్రామంలో ఈ నెల 17న జరిగే తీర్థంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి శ్రీహరిరాజు హెచ్చరించారు. శనివారం మురారి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్థానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుడా ఏర్పాట్లు చేయాలన్నారు. సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. తీర్థం సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కమిటీ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ శివనాగు, టిడిపి యువ నాయకులు జాస్తి వసంత్ పాల్గొన్నారు.

శ్రీకాంత్‌ను అభినందిస్తున్న ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప

గౌడ డైరెక్టర్‌గా శ్రీకాంత్ ప్రమాణం

ప్రజాశక్తి – సామర్లకోట

రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బడుగు శ్రీకాంత్ శనివారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో జరిగిన కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ గా శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం గావించి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంఎల్‌ఎ చినరాజప్ప, నాయకులు అడబాల కుమార స్వామి, కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, నిమ్మకాయల కిరణ్, తదితరులు అభినందించారు. తొలుత సామర్లకోట నుంచి భారీ ప్రదర్శనగా శ్రీకాంత్ బృందం విజయవాడకు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లారు.

ప్రతిభను చాటుకునేందుకు 'యువ ఉత్సవ్' వేదిక

ప్రజాశక్తి – తాళ్లరేవు

జెసిని సత్కరిస్తున్న విద్యార్థులు

యువత తమ ప్రతిభను చాటుకునేందుకు 'యువ ఉత్సవ్' వేదికగా నిలుస్తుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం పైడా కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో పోటీలలో రాణించాలన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. యువ ఉత్సవంలో ఏర్పాటు చేసిన మెడికల్, డిఆర్‌డిఎ, అగ్నిమాపక ఇతర శాఖల స్టాళ్లను జెసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ రావు, కళాశాల సెక్రటరీ నిత్యశ్రీరామ్, కాలేజీ ఇంక్యుబేషన్ డైరెక్టర్ వంశీ, యువత, యువతీ యువకులు పాల్గొన్నారు.

6వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి – పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం 6వ రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ సెంటర్లోని సమ్మె శిబిరాన్ని యూనియన్ జిల్లా నాయకులు సుంకర దుర్గాప్రసాద్, శ్రీను సందర్శించి మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్‌లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. అతి తక్కువ వేతనాలు పొందుతున్నారన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సెలవులు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, కెవి.రమణ, ఎ.రామకృష్ణ, స్వామి, వి.భాస్కర్, బి.భద్రరావు, టి.సాయికృష్ణ, జి.నాగేశ్వరరావు, ఎస్‌కె.బషీర్, ఎన్.శివ, ఎం.భద్రరావు, బి.రవిచంద్రకుమార్, జి.సతీష్, ఎస్.సత్తిరాజు, పి.శ్రీను పాల్గొన్నారు

దీక్షా శిబిరంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

వైసిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా రూప

ప్రజాశక్తి – సామర్లకోట

పెద్దాపురం నియోజకవర్గం వైసిపి మహిళా అధ్యక్షురాలుగా సేపేని రూప ఎంపికయ్యారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు ఆశీస్సులతో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా నియమించినట్టు చెప్పారు. ఈ పదవి తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నియోజకవర్గంలో పార్టీ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.

విద్యా దీవెన నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి – ప్రత్తిపాడు

గ్రామంలో పర్యటిస్తున్న ముదునూరి

తక్షణమే విద్యా దీవెన నిధులను తక్షణమే విడుదల చేయాలని వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు. శనివారం ప్రత్తిపాడు మాజీ ఎంపిటిసి సభ్యులు పత్రి రమణ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలలు అయినా నేటికీ విద్యార్థులకు విద్యా దీవెన నిధులను విడుదల చేయలేదన్నారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని ఒత్తిడి తెస్తున్నారన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు, మాగపు శివ, బొల్లు సత్యాలు పాల్గొన్నారు.

హ్యాకథాన్ 2కె-25 పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు

ప్రజాశక్తి – గండేపల్లి

ఆదిత్య విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే స్మార్ట్ డిజైన్ హ్యాకథాన్ 2కే–25 పోటీకి సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో ఛాన్సలర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ హ్యాకథాన్ వచ్చే ఏడాది జనవరి 24న జాతీయ స్థాయిలో జరుగుతుందన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మాత్రమే ఏర్పాటు చేసిన ఈ పోటీలో తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక గొప్ప వేదికగా ఆదిత్య నిలుస్తోందన్నారు. ఈ పోటీల్లో విజేతలకు రూ.50 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్స్ డాక్టర్ దోలా సంజయ్, జెడి.వెంకటేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ రామ్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

50 శాతం కూడా డంపింగ్ యార్డుకు తరలని చెత్త

ప్రజాశక్తి – కాకినాడ

నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్తలో 50 శాతం కూడా డంపింగ్ యార్డుకు తరలించడం లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. 5 లక్షల జనాభా కలిగిన నగరంలో రోజుకు 240 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందన్నారు. ఆ చెత్తలో సుమారు 60మెట్రిక్ టన్నుల చెత్తను ఉప్పుటేరు కాలువలోకి, మరో 60 మెట్రిక్ టన్నుల చెత్తను రైల్వే ట్రాక్ ప్రహరీల వెనుకకు, 20మెట్రిక్ టన్నుల ఎండు చెత్తను వివిధ ప్రదేశాల్లో దగ్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. స్మార్ట్ సిటీలో 5వేల మంది పారిశుధ్య సిబ్బంది అవసరం ఉందని, అయితే అందుకు తగిన సిబ్బంది నేడు లేకుండా పోయిందన్నారు. దీంతో ఎక్కడి చెత్త అక్కడే అన్నట్లుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో చెత్తను వేస్తున్నారని అన్నారు. ప్రజారోగ్యం మెరుగు దలకు సంపూర్ణ పారిశుధ్య నిర్వహణ చేపట్టడమే పరిష్కారమని, అయితే కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం ఆ దిశగా ఆలోచించడం లేదన్నారు. ప్రత్యేక అధికారి సమీక్ష నిర్వహించి స్మార్ట్ సిటీ అవస్థలు పరిష్కారం చేయాలని ఆయన కోరారు.

వల్లభ స్వామికి రూ.2.42 లక్షల ఆదాయం

ప్రజాశక్తి – పెద్దాపురం

తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం రూ.2.42 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యానిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.1,44,940, అన్నదాన విరాళాల ద్వారా రూ.63,175, కేశఖండన ద్వారా రూ,6969, తులాభారం ద్వారా రూ.550, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.27,075 వెరసి రూ.2,42,700 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికలకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి శిక్షణా తరగతుల ప్రారంభం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం రూరల్

జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని, అటువంటి రంగాన్ని ఎంచుకొని శిక్షణ పొందుతున్న డిఎస్‌సి అభ్యర్థులను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. రాజమహేంద్రవరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో నిర్వహిస్తున్న మెగా డిఎస్‌సి ఉచిత శిక్షణ తరగతులను మంత్రి కందుల దుర్గేష్ శనివారం ప్రారంభించారు. అన్ని రంగాల్లో ప్రతిభను ప్రదర్శిస్తున్న వెనుకబడిన తరగతుల కులాల విద్యార్థులు మరింత కష్టపడి చదివి భవిష్యత్తులో అద్భుతమైన ఉపాధ్యాయులుగా రాణించేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, గొప్ప వేదిక అని మంత్రి పేర్కొన్నారు. బిసి స్టడీ సర్కిళ్లలో డిఎస్‌సికి అందిస్తున్న ఉచిత శిక్షణను బిసి అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్‌సి యాక్షన్ ప్లాన్‌లా త్వరలోనే బిసి యాక్షన్ ప్లాన్ తీసుకొస్తామని తద్వారా అవకాశాలను మరింత మెరుగు పరుస్తామని, అందుకు కూటమి ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో డిఎస్‌సి అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 16 వేల పైచిలుకు పోస్టులతో మెగా డిఎస్‌సి ప్రకటించిందన్నారు. అంతేగాక భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా రాణించేందుకు శిక్షణ ఇచ్చేలా స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసిందన్నారు. అభ్యర్థులు కష్టం, ప్రతిభను నమ్ముకుని ముందుకు వెళ్తే కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం చేయూతనిస్తుందనిహామీ ఇచ్చారు. కష్టపడి చదివి డిఎస్‌సి సాధించి ఉపాధ్యాయులుగా రాణించాలని అభ్యర్థులకు సూచించారు. విజయానికి షార్ట్ కట్ అంటూ ఏమీ ఉండదని కష్టపడి చదవడమే విజయానికి ఏకైక మార్గమని ప్రేరేపించారు. 90 శాతం కష్టం, 10 శాతం అదృష్టం కలిసి వస్తే విజయం వరిస్తుందన్నారు. డిఎస్‌సి ఉచిత శిక్షణ తరగతులు 12 ఫిబ్రవరి 2025 వరకూ కొనసాగుతాయని తెలిపారు. పోటీతత్వంతో విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు.

సిపిఎం సభ్యుడు చంటి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి – పిఠాపురం

సిపిఎం సభ్యుడు పెదపూడి చంటి ఆకస్మికంగా శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతి సమాచారాన్ని తెలుసుకున్న సిపిఎం మండల కన్వీనింగ్ కమిటీ సభ్యులు చంటి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కె.చిన్న, నాయకులు కోనేటి రాజు నాగేశ్వరరావు, కె.మణి, వీరబాబు, రాజేష్, సూర్యనారాయణ, శ్రీను అప్పన్న, రమణ, రామకృష్ణ, మణికంఠ పాల్గొన్నారు.

డాక్యుమెంటు పడిపోయినది

పల్నాటి సుభద్ర w/o లేట్ త్రిమూర్తులు D.no 6-2-25/3, గాంధీనగర్,అమలాపురం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నివాసి అయిన నేను **ది.10-11-2024**వ తేదీన అమలాపురం గాంధీనగర్ నుండి గడియార స్తంభం సెంటర్ కు నా భర్త లేట్ త్రిమూర్తులుకు చెందిన గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ అమలాపురం సబ్ రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంటు **నెం.302/2005** ను జిరాక్స్ తీసుకొనుటకు తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో జారి పడిపోయినది. ఎంత వెతికినా సదరు డాక్యుమెంటు దొరకలేదు.దొరికిన వారు ఈ అడ్రస్ కు అందజేయగలరు.

పల్నాటి సుభద్ర
W/o. లేట్ త్రిమూర్తులు, డో.నెం. 6-2-25/3,
గాంధీనగర్, అమలాపురం,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్:9701587773